ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME, Trademark, Food License (Fssai), ISI License, RNI, Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 28-9-2025 సంపుటి : 1 సంచిక :105 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## జోక్యం చేసుకుంటే దీటుగా బదులిస్తాం

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలే నిధులు సమకూరుస్తున్నాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ దేశం చైనా విరుచుకుపడింది.



బీజింగ్: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలే నిధులు సమకూరుస్తున్నాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ దేశం చైనా విరుచుకుపడింది. మిగతా 2లో

## ఐరాసలో నాకు ఘోర అవమానం.. దర్యాప్తు చేయాలి

ఐరాస ప్రధాన కార్యాలయంలో ఎదురైన చేదు అనుభవాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఐరాస ప్రధాన కార్యాలయంలో ఎదురైన చేదు అనుభవాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస ప్రధాన కార్యదర్శికి మిగతా 2లో

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కో జీ(70)కి ఐదేళ్ల జైలు శిక్ష పడింది

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కో జీ(70)కి ఐదేళ్ల జైలు శిక్ష పడింది.



పారిస్: ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కో జీ(70)కి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. లిబియా నేత దివంగత కల్నల్ గడాఫీ నుంచి అక్రమంగా లక్షలా ది యూరోలను పొందేందుకు నేరపూరిత మిగతా 2లో

## దీపం-2 పథకం... లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.1,704 కోట్లు జమ చేశాం



- 'దీపం-2' పథకం కింద ఇప్పటివరకు రూ.1,704 కోట్ల సబ్సిడీ విడుదల
- రాష్ట్రవ్యాప్తంగా 1.04 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం
- ఏజెన్సీ ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ల మార్పిడికి కేబినెట్ ఆమోదం
- 23,912 గిరిజన కుటుంబాలకు 14.2 కేజీల సిలిండర్లు
- శాసనమండలిలో వివరాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం-2' పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ.1,704 కోట్ల సబ్సిడీని మిగతా 2లో

ఉద్యోగాల వివరాలతో త్వరలో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్

నాలుగు రోజులుగా తీవ్ర జ్వరం, దగ్గుతో బాధ

మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు

పవన్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష

ఆరోగ్యంతో పాటు ఓజీ విజయాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి

బాక్సాఫీస్ వద్ద దూసుకెళుతున్న ఓజీ సినిమా

రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలపై నేడు శాసనసభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల కాలంలోనే రాష్ట్రంలోని వివిధ రంగాల్లో మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు.

మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో 9,093 మందిని, పోలీస్ విభాగంలో 6,100 మందిని నియమించినట్లు తెలిపారు.

వీటితో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి, వర్క్ ఫ్రం హోం అవకాశాల ద్వారా మరో 5,500 మందికి ఉపాధి లభించిందన్నారు.

ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల ద్వారా అత్యధికంగా 3,48,891 మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.

### ఏపీలో ఉద్యోగాల జాతర... మౌలిక వసతుల్లో

# మేం నంబర్ 2

**కూటమి ప్రభుత్వంలో 15 నెలల్లో 4.71 లక్షల ఉద్యోగాలిచ్చాం**


**రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన హైవే పనులు**

**'ఓజీ' విజయాన్ని పవన్ కల్యాణ్ ఆస్వాదించాలి: సీఎం చంద్రబాబు**

**2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి**

రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలపై నేడు శాసనసభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల కాలంలోనే రాష్ట్రంలోని వివిధ రంగాల్లో మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. మిగతా 2లో

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. హైవేల నిర్మాణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.



## బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదు



- బాలకృష్ణపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మాజీ మంత్రి జోగి రమేశ్
- చంద్రబాబుకు తొత్తుగా మారారని విమర్శ
- భావప్రకటనా స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపణ
- బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదని, ఆయన నారా వారి వారసుడని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదని, ఆయన నారా వారి వారసుడని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు అందించాలి

**బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నాడా?**

'బాలకృష్ణకు ఎందుకంత అహంభావం?'

అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

బాలయ్యపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బొత్స సత్యనారాయణ

చిరంజీవిపై వ్యాఖ్యలను జనసేన ఎందుకు ఖండించడం లేదని ప్రశ్న

స్పీకర్, టీడీపీ మౌనంపైనా బొత్స ఆగ్రహం



టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వైసీపీ సీనియర్ నేత, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్న ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మిగతా 2లో

## మహిళా చైతన్యానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ



వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిలబడి, ఆ దారుణ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ పేర్కొన్నారు.

తమ పార్టీ రాష్ట్రంలో కార్యాలయంలో ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిలబడి, మిగతా 2లో


### వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర లక్షల కోట్లతో రాష్ట్రాన్ని

# అప్పుల పాలు చేసింది

**వైసీపీ హయాంలో 5 ఏళ్లు పాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారు**

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శాసన మండలిలో వాడీ వేడీ చర్చ జరిగింది.

ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు , విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం నడిచింది.



ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శాసన మండలిలో వాడీ వేడీ చర్చ జరిగింది. ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు మిగతా 2లో

## పారదర్శకంగా జాబితా పంపాలి



- గెలుపు అవకాశాలే ఏకైక ప్రామాణికంగా అభ్యర్థుల ఎంపిక
- రెండు రోజుల పాటు సాగిన సుదీర్ఘ సమీక్షా సమావేశం
- పనితీరు, విధేయత, వయసుపై పార్టీ అధిష్ఠానం ఆరా మిగతా 2లో

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ..

జయంతి వేళ కేటీఆర్ ట్వీట్

యూరియా అడిగితే రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా?... జీఎస్టీ పేరిట ఎనిమిదేళ్లలో రూ.15 లక్షల కోట్ల దోపిడీ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి.ఈ క్రమంలోనే ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు.

ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారు ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని కొనియాడారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుండగా, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు మండిపడ్డారు.

### రైతు ద్రోహి కాంగ్రెస్..

# ప్రజా ద్రోహి బీజేపీ

**కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న కరీంనగర్ వైద్యులు**

**బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

**చంద్రబాబు కోసమే మేడిగడ్డను పట్టించుకోవడం లేదు**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి. ఈ క్రమంలోనే మిగతా 2లో

భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి చాటే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఐలమ్మ గారి జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని గుర్తు చేశారు.



## త్రిబుల్‌ఆర్ బాధితులకు అండగా ఉంటా'



- బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు.
- ఎర్రవల్లి నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, సబితా రెడ్డితో భేటీ అయ్యారు.
- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్‌ను కేసీఆర్ ప్రకటించారు. మిగతా 2లో

## జోక్యం చేసుకుంటే దీటుగా బదులిస్తాం

తాము రష్యాతో జరుపుతున్న వాణిజ్యంపై అమెరికా జోక్యం చేసుకుని ఎలాంటి చర్యలైనా చేపడితే దానికి దీటుగా బదులిస్తామని చైనా స్పష్టంచేసింది.చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. యూరోపియన్ యూనియన్‌తో పాటు సాక్షాత్తు అమెరికానే రష్యాతో వాణిజ్యం నెరుపుతున్నాయని చెప్పారు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని నివారించి శాంతిని నెలకొల్పేందుకు చైనా చర్చలను చురుకుగా ప్రోత్సహిస్తోందని ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. చైనా, భారత్ దేశాలు రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తూ ఆ దేశానికి ఆర్థిక బలాన్నిస్తున్నాయని ట్రంప్ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.'అమెరికా, ఈయూ దేశాలతోపాటు ప్రపంచంలోని చాలా దేశాలు రష్యాతో వాణిజ్యం చేస్తున్నాయి. చైనా, రష్యా కంపెనీలు డబ్ల్యూటీఓ నిబంధనలు, మార్కెట్ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకుంటూ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. మేము ఏ థర్డ్ పార్టీని కూడా లక్ష్యంగా ఎంచుకోలేదు. ఎవ్వరి ప్రయోజనాలను కూడా దెబ్బతీయట్లేదు. మా న్యాయమైన హక్కులను, ప్రయోజనాలను కాపాడేందుకు ఏం చేయాలో అది మాత్రమే చేస్తాం' అని గుయో జియాకున్ చెప్పారు.

## ఐరాసలో నాకు ఘోర అవమానం.. దర్యాప్తు చేయాలి

లేఖ రాశానని తన సొంత మాధ్యమం ట్రూత్ సోషల్‌లో బుధవారం పేర్కొన్నారు.అందులో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలని కోరానని తెలిపారు. 'ఐరాసలో నాకు అవమానం జరిగింది. ఒకటి కాదు.. రెండు కాదు..మూడు అత్యంత దురదృష్టకరమైన ఘటనలు జరిగాయి. మొదట ఎస్కలేటర్‌పై అడుగుపెట్టిన వెంటనే ఆగిపోయింది. మెలనియా నేను మెట్లు ఎక్కి వెళ్లాం. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు.అది దాదాపు 15 నిమిషాలపాటు ఆగిపోయింది. కానీ శుభవార్త ఏమిటంటే ఈ ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి. ఇక మూడోది ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉంది. నేను ప్రసంగం ముగించిన తర్వాత నా భార్య మెలనియావైపు చూసి అడగ్గా..ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని చెప్పారు. ఇవి యాదృచ్ఛికం కాదు. ఆ సంస్థ తనను తాను చూసి సిగ్గుపడాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందించారు.'ట్రంప్ బృందంలోని వీడియోగ్రాఫర్ వారిని తన కెమెరాలో చిత్రీకరించడానికి వెనక్కి తిరిగి ఎస్కలేటర్ పై భాగానికి వెళ్తున్నారు. పై భాగానికి ఆయన చేరే సమయానికి ట్రంప్ దంపతులు ఎస్కలేటర్ మెట్లపై అడుగుపెట్టారు. వీడియోగ్రాఫర్ అనుకోకుండా భద్రత బటన్‌ను నొక్కి ఉంటారు. అందుకే అది ఆగింది. సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ దీనిని గుర్తించింది' అని పేర్కొన్నారు.

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు

కుట్రకు పాల్పడినట్లు తేలడంతో పారిస్ క్రిమినల్ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది.ఈ తీర్పుపై మాజీ అధ్యక్షుడు అప్పీలుకు వెళ్లినా జైలుకు వెళ్లక తప్పదని జడ్జి పేర్కొనడం గమనార్హం. లిబియాపై అప్పట్లో పశ్చిమదేశాలు విధించిన ఆంక్షలను సడలించేందుకు సర్కోజీ సాయమందించడం, ప్రతిగా సర్కోజీ ఎన్నికల ప్రచారానికి గడాఫీ నిధులను సమకూర్చడం ఈ కుట్రలో కీలకంగా ఉన్నాయి. సర్కోజీ 2007-12 కాలంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిగా ఉన్నారు.

## దీపం-2 పథకం... లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.1,704 కోట్లు జమ చేశాం

విడుదల చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం నాడు శాసనమండలిలో 'సూపర్-6' హామీలపై జరిగిన చర్చలో ఆయన ఈ వివరాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.04 కోట్ల కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి లబ్ధిదారులకు 2.55 కోట్ల గ్యాస్ సిలిండర్లను రీఫిల్ చేసినట్లు మంత్రి వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడమే లక్ష్యంగా దీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులు సిలిండర్ బుక్ చేసుకుని, డెలివరీ తీసుకున్న వెంటనే సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవల సెప్టెంబర్ 4న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు నాదెండ్ల మనోహర్ గుర్తుచేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని 23,912 గిరిజన కుటుంబాలు వినియోగిస్తున్న 5 కిలోల గ్యాస్ సిలిండర్లను 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్లుగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రూ.5.54 కోట్ల అంచనా వ్యయంతో 16 జిల్లాల్లోని గిరిజన కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.పథకం అమలు తీరును వివరిస్తూ, మొదటి రౌండ్‌లో రూ.764 కోట్లు, రెండో రౌండ్‌లో రూ.790 కోట్లు విడుదల చేశామన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న మూడో రౌండ్ (ఆగస్టు-నవంబర్) కోసం ఇప్పటికే రూ.150 కోట్లు విడుదల చేయగా, మొత్తం రూ.867 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కట్టెల పొయ్యిపై ఆధారపడటాన్ని తగ్గించి, మహిళల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## బాలకృష్ణ అసలు ఎన్టీఆర్ వారసుడే కాదు

అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై బాలకృష్ణ, కామినేని శ్రీనివాస్ చేసిన విమర్శలపై వైసీపీ నేతలు ఘాటుగా స్పందించారు. గుంటూరు జిల్లా జైల్లో ఉన్న సోషల్ మీడియా కార్యకర్త తారక్ ప్రతాపరెడ్డిని పరామర్శించిన అనంతరం జోగి రమేశ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."పవిత్ర దేవాలయం లాంటి అసెంబ్లీలోకి మ్యాన్షన్ హౌస్ తీసుకురావచ్చా?" అని ప్రశ్నించిన జోగి రమేశ్, బాలకృష్ణ తీరుపై మండిపడ్డారు. బాలకృష్ణ నిజంగా నందమూరి వారసుడైతే, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి అధ్యక్షుడిగా ఉండాలని సవాల్ విసిరారు. చంద్రబాబు ఆ పార్టీకి అధ్యక్షుడు కాబట్టి బాలకృష్ణ ఎన్టీఆర్ వారసుడు కాదని, ఎప్పుడో చంద్రబాబుకు తొత్తుగా మారిపోయారని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వం ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తోందని జోగి రమేశ్ ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై పోస్ట్ పెట్టినందుకే సోషల్ మీడియా కార్యకర్త తారక్ ప్రతాపరెడ్డిని అరెస్ట్ చేశారని, ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. జగన్ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే, వాటిని కూడా ఈ ప్రభుత్వం అమ్మేయాలని చూస్తోందని ఆరోపించారు.ఇదే సందర్భంగా వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలన్నీ డిజిటల్ బుక్ లో నమోదు చేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక, అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోం" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోగి రమేశ్ తో పాటు గుంటూరు వైసీపీ నేత నూరి ఫాతిమా కూడా పాల్గొన్నారు.

## పారదర్శకంగా జాబితా పంపాలి

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార బీజేపీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అభ్యర్థుల ఎంపికపై రెండు రోజుల పాటు సుదీర్ఘంగా చర్చించిన పార్టీ నాయకత్వం ఈసారి పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు షాక్ ఇవ్వడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, దాదాపు 15 మందికి పైగా ప్రస్తుత శాసనసభ్యులకు టికెట్లు నిరాకరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.రాష్ట్ర, జాతీయ స్థాయి సీనియర్ నేతల నేతృత్వంలో దాదాపు 15 గంటల పాటు ఈ మారథాన్ సమావేశం జరిగింది. ఈసారి అభ్యర్థుల ఎంపికలో 'గెలుపు అవకాశాలు' అనే అంశానికే బీజేపీ పెద్దపీట వేస్తోంది.

## త్రిబుల్‌ఆర్ బాధితులకు అండగా ఉంటా'

బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవల్లి నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, సబితా రెడ్డితో భేటీ అయ్యారు.ఇదిలా ఉండగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్‌ను కేసీఆర్ ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో.. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యతనిస్తూ వారిని అభ్యర్థిగా ఎంపిక చేశారు.చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా, వారి నిబద్ధతను పరిశీలించిన మీదట, మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపు, గౌరవాన్నిస్తూ జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.భూ నిర్వాసితులకు న్యాయం చేయడానికి త్రిబుల్‌ఆర్ దక్షిణ భాగం రహదారి వెళ్తున్న నియోజకవర్గాల శాసనసభ్యులతో కలిసి సీఎంతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.త్రిబుల్‌ఆర్ దక్షిణ భాగం రహదారి కింద మునుగోడు నియోజకవర్గంలో భూములు కోల్పోతున్న చౌటుప్పల్, నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడెం మండలాలకు చెందిన భూ నిర్వాసితులు మాకు న్యాయం చేయాలని మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆశ్రయించారు.

## ఇనుము మాయంపై విచారణ: మంత్రి కొల్లు రవీంద్ర

దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ.. క్వార్ట్జ్‌ను కేంద్రం మేజర్ మినరల్ జాబితాలో చేర్చాక దాని అక్రమ తవ్వకం పెరిగిందని.. దీనికి సంబంధిచి విచారణ చేసి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ సహా పలువురిని అరెస్టు చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కేసులు ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందని అన్నారు. వీరు సుమారు 250 కోట్ల రూపాయల మేర క్వార్జ్ తవ్వేశారని తేలిందన్నారు. ఈ విషయంపై వివరాలు తీసుకుని రికవరీ చేయడానికి కూడా అధికారులకు చట్టపరంగా ఆదేశాలు ఇస్తామని చెప్పారు. ఓబుళాపురం మైనింగ్ విషయంలో సీబీఐ సీజ్ చేసిన ఖనిజాన్ని మాయం చేసిన ఆరోపణలపైనా విచారణ చేయించి చర్యలకు ఆదేశాలు ఇస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# ఏపీలో ఉద్యోగాల జాతర...

# మౌలిక వసతుల్లో మేం నంబర్ 2

మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో 9,093 మందిని, పోలీస్ విభాగంలో 6,100 మందిని నియమించినట్లు తెలిపారు. వీటితో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి, వర్క్ ఫ్రం హోం అవకాశాల ద్వారా మరో 5,500 మందికి ఉపాధి లభించిందన్నారు. ప్రైవేట్ రంగంలో పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల ద్వారా అత్యధికంగా 3,48,891 మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. ఎవరు, ఎక్కడ, ఏ రంగంలో ఉద్యోగం పొందారనే పూర్తి వివరాలతో త్వరలోనే ఒక పోర్టల్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తొలి తరం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. హైవేల నిర్మాణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైల్వే రంగంలో రాష్ట్రంలో 145 రకాల పనులు పురోగతిలో ఉన్నాయని, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ల ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖపట్నం రైల్వే జోన్‌ను ప్రారంభించి, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించామని గుర్తుచేశారు.లాజిస్టిక్స్ రంగంలో రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు. కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మన రాష్ట్రమే ఉందని, కొత్తగా రానున్న నాలుగు పోర్టుల నిర్మాణంతో ఈ సామర్థ్యం మరింత పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. పోర్టుల నిర్మాణానికి నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని పనిచేస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల కోసం ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు నిర్మిస్తున్నామని, జల రవాణా కోసం ఇన్‌లాండ్ మార్గాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. విమానయాన రంగం గురించి మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలోని ఇతర ఎయిర్‌పోర్టులలో టెర్మినళ్లు, రన్‌వేలను విస్తరిస్తామని ఆయన సభకు వివరించారు. నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.దసరా ఉత్సవాల విషయంలో విజయవాడ నగరాన్ని దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన కోల్‌కతా, మైసూరు నగరాల సరసన నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర పర్యాటక రంగంలో విజయవాడ దసరా వేడుకలను ఒక ముఖ్యమైన ఆకర్షణగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. గత నాలుగు రోజులుగా ఆయన వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. జ్వరంతో పాటు దగ్గు కూడా తీవ్రంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. ఈ విషయం తెలియగానే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి, పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్పందనను తెలియజేశారు. "గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయన తిరిగి పూర్తి ఆరోగ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవలు అందించడంతో పాటు, సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న 'ఓజీ' సినిమా విజయాన్ని కూడా ఆస్వాదించాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.మరోవైపు, పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఓజీ' గురువారం విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. తొలి ప్రదర్శన నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రదర్శితమవుతూ, వసూళ్ల పరంగా దూసుకెళ్తోంది. ఇలా సినిమా విజయాన్ని ఆస్వాదిస్తున్న సమయంలోనే పవన్ అనారోగ్యానికి గురికావడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తమ అభిమాన నేత త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

# రైతు ద్రోహి కాంగ్రెస్.. ప్రజా ద్రోహి బీజేపీ

ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా చాకలి ఐలమ్మకు నివాళు లర్పిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారు ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి చాటే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఐలమ్మ గారి జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని గుర్తు చేశారు. పాలకుర్తి మార్కెట్ యార్డుకు ఐలమ్మ పేరు పెట్టి.. ఆమె జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుండగా, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుతాన్ని రైతు ద్రోహిగా, బీజేపీ సర్కార్‌ను ప్రజా ద్రోహిగా అభివర్ణించారు. మోదీ ప్రభుత్వం జీఎస్టీ పేరిట ఎనిమిదేళ్లుగా ప్రజల నుంచి రూ.15 లక్షల కోట్లు దోచుకుందన్నారు. కానీ బిహార్ ఎన్నికల కోసం శ్లాబులు తగ్గించి పండుగ చేసుకోవాలనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌కు చెందిన వైద్యులు ఒంటెల రోహిత్ రెడ్డి, గోగుల గౌతమి రెడ్డి బుధవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. యూరియా కోసం రోడ్డెక్కిన రైతులపై ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయిస్తోందని, సూర్యాపేటలో గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. పోలీసుల దాష్టీకాన్ని ఎస్సీ, ఎస్టీ, మానవ హక్కుల కమిషన్ల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రైతులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెబుతున్న 'మొహబ్బత్‌కీ దుకాణ్'అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని ఘాటుగా విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. అధికారం కోసం అడ్డమైన హామీలిచ్చి అమలు చేయకపోవడాన్ని కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందన్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) బృందం సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్లు అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లోకుర్తి నరేష్‌కు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదన్నారు. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తెస్తే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

రేవంత్.. మోదీ, చంద్రబాబుల కోవర్ట్

'ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు ఆడిస్తున్నట్లు ఆడుతున్న కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుంటే రేవంత్ తప్పు పట్టడం లేదు.. కానీ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు కేసీఆర్ రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారు. రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యం. గత ఎన్నికల్లో ఓటమికి ప్రజలను నిందించాల్సిన అవసరం లేదు, నాయకులుగా మనమే విఫలమయ్యాం. ఎమ్మె ల్యే ఓడిపోయినా ఫర్వాలేదు, కేసీఆర్ గెలిస్తే చాలని ప్రజలు భావించడం వల్లే మనకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కష్టపడి కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తెస్తే కాంగ్రెస్ దాన్ని ఆగం చేస్తోంది'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు అందించాలి

దుమారం రేపిన నేపథ్యంలో, బొత్స ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నారా? అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఏం చూసుకుని అంత అహంభావం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక మాజీ ముఖ్యమంత్రిని, ఒక అగ్ర కథానాయకుడిని ఉద్దేశించి సభలో ఆ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని బొత్స ప్రశ్నించారు. మెగాస్టార్ చిరంజీవిని అన్ని మాటలు అంటుంటే జనసేన పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ఆయన నిలదీశారు. బాలకృష్ణ వ్యాఖ్యలను ఆయన సొంత పార్టీ అయిన టీడీపీ కూడా ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రశ్నించారు.అసెంబ్లీలో బాలకృష్ణ ఆ మాటలు సాధారణంగానే అన్నారా లేక ఏదైనా ప్రత్యేక అజెండాతో ఆ వ్యాఖ్యలు చేశారా అనే అనుమానం కలుగుతోందని బొత్స అన్నారు. పెద్ద పెద్ద మాటలు చెప్పే శాసనసభ స్పీకర్, బాలకృష్ణ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో తేలాలని బొత్స డిమాండ్ చేశారు. మండలి చైర్మన్ సీటులో దళితుడు కూర్చున్నాడని అవమానించాలని ప్రభుత్వ పెద్దలు చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు అందించాలన్నారు బొత్స. శాసనమండలి వాయిదా పడిన అనం తరం మీడియా పాయింట్ వద్ద బొత్స మాట్లాడారు. అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలు వినడానికి సిగ్గుపడుతున్నామని, చట్ట సభల్లో ఇలా జరగడం దురదృష్టకరమన్నారు. 'బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు మొత్తం రికార్డుల్లో ఉంది. ఆయన మామూలుగా ఉన్నాడా?, ఒక మాజీ సీఎంని, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరోని అవమానించడం సరికాదు. సభలో లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు. సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పుడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?, మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం.. వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం' అని బొత్స పేర్కొన్నారు. తాత్సారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తలుచుకుంటే ఒక్కరోజులోనే కేంద్రంలో బీసీ బిల్లులకు ఆమోదం లభిస్తుందని.. కానీ కిషన్‌రెడ్డికి తెలంగాణ ప్రజలన్నా, బీసీలన్నా నచ్చ రని ఆరోపించారు. రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామన్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మహేశ్‌గౌడ్ మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. "కాళేశ్వరం అవినీతిని వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. కేంద్రానికి అప్పగిస్తే 48గంటల్లో చర్యలు తీసుకుంటామని, తామెంటో చూపిస్తామని కిషన్‌రెడ్డి బీరాలు పలికారు. ఆయన విజ్ఞప్తి మేరకే సీబీఐకి అప్పగించాం. ఏమైంది? కిషన్‌రెడ్డి ఎక్కడ? చర్యలు తీసుకోవడానికి కేంద్రం ఎందుకు తాత్సారం చేస్తోంది?" అని ప్రశ్నించారు.

# వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర లక్షల కోట్లతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది

, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఆరు పథకాలు అమలు చేస్తే.. అది సూపర్ హిట్ అంటారని.. మూడు కార్యక్రమాలు చేసి అయిపోయిందంటే ఎలా... అన్నీ చేయాలి కదా అని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'మేమిచ్చిన హామీలన్నింటినీ అమలు చేశాం. సూపర్ సిక్స్.... సూపర్ హిట్ కాదు.. సూపర్ డూపర్ హిట్ అయింది. రెండు జెడ్పీటీసీ ఎన్నికలు జరిగితే ప్రజలు వైసీపీకి డిపాజిట్లు రాకుండా చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారనేందుకు ఫలితాలు నిదర్శనం' అని మంత్రి చెప్పుకొచ్చారు.సూపర్ సిక్స్ హామీల అమలు చర్చలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 16 రకాల బస్సులుండగా కేవలం 5 కేటగిరీ బస్సుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని తెలిపారు. తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం 2 సిలిండర్లను ఎగ్గొట్టిందంటూ వ్యాఖ్యానించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు కోసం నిధులు విడుదల చేయడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు వరుదు కళ్యాణి.వైసీపీ ఎమ్మెల్సీ కళ్యాణి ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టారు మంత్రి అచ్చెన్నాయుడు. వైసీపీ హయాంలో 5 ఏళ్లు పాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర లక్షల కోట్లతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పులు చేశాం కాబట్టి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేరని వైసీపీ సభ్యులు ఆశించారని.. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నా అధిగమించి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చుతోందని స్పష్టం చేశారు. చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రంలో పుట్టడం సీఎం కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. వైసీపీ ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నారని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ఏడాదిలోనే అమలు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు 20 వేలు సాయం చేస్తామన్నామని.. రాష్ట్రం 14 వేలు కేంద్రం 6 వేలు చొప్పున రైతులకు ఇస్తామని చెప్పి అమలు చేస్తున్నామని చెప్పారు. 3 లక్షల మంది కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. "ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం" అని పేర్కొన్నారు. ఆయన సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు.

## మహిళా చైతన్యానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ

ఆ దారుణ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. తమ పార్టీ రాష్ట్రంలో కార్యాలయంలో ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విసునూరు రామచంద్ర రెడ్డి వంటి భూస్వాముల బలవంతపు పన్నుల వసూలు వంటి చర్యలను తీవ్రంగా ఎదుర్కొని, చాకలి ఐలమ్మ పోరాటం అమూల్యమైన విజయం సాధించారని పేర్కొన్నారు. ఐలమ్మ గొప్ప పోరాట చరిత్రను గత పాలకులు బాధ్యతలేని విధంగా దాచిపెట్టడానికి ప్రయత్నించారు. వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలబెట్టకపోవడం అనేది అసూయతో, స్వార్థంతో వ్యవహరించే పాలకుల దుశ్చర్య ఇది. పెత్తందారి పెట్టుబడి దారితనం, బూర్జువా మనస్తత్వంతో ఉన్న ప్రభుత్వాలు తరచుగా ఇలాగే చరిత్రను మరచిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా ప్రధాని మోడీ పాలనలో కూడా బడుగు, బలహీన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కేంద్ర మంత్రివర్గంలో వారికి స్థానం కల్పించడం, బీసీల హక్కులను పరిరక్షించడానికి జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇవ్వడం వంటి అనేక ముఖ్యమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ పథకాలతో దేశవ్యాప్తంగా బడుగు వర్గాలకు, బీసీలకు విస్తృతంగా అవకాశాలు దొరికాయని అనేక సందర్భాలు నిరూపించాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్?రెడ్డి బీసీల పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు.స్థానిక సంస్థల్లో తాము జీవో తీస్తామంటూ మాటలు మాత్రమే చెలాయించడం తప్ప నిజంగా పారదర్శకంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలనే ఆలోచన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రివర్గం, విద్యారంగం, ఉద్యోగాల్లో బీసీలకు ఎక్కడ 42 శాతం హక్కులు ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్?చేశారు. బీసీలకు ద్రోహం చేసిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు క్షమాపణ చెప్పాలి.

# ఆర్ డిఎస్ స్కీం లో జరిగే లోపాలను సరి చేయండి

- అన్ని గ్రామాల్లో త్రీ ఫేస్ కరెంట్ కు చర్యలు తీసుకోండి
- అసెంబ్లీ లో మాట్లాడిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి




**కావలి : గాయత్రి వార్తలు**

ఆర్ డిఎస్ స్కీం లో జరిగే లోపాలను సరి చేయాలని, గ్రామాల్లో అనైక్యత రాకుండా చర్యలు తీసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్‌శాఖను చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే శాఖ అని పిలుస్తారని, కానీ ఈ వెలుగు అందరికీ సమానంగా చేరకపోతే, ఆ శాఖపై నమ్మకం తగ్గిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021-22లో ఆర్డీఎస్ఎస్ పేరుతో దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ.3,03,000 కోట్లు మంజూరు చేసిందన్నారు. అందులో మన ఆంధ్రప్రదేశ్ వాటా రూ.15,508 కోట్లన్నారు. రోజుకు 9 గంటల కరెంట్, గ్రామాలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం పథకం ఉద్దేశ్యం అని తెలిపారు. నెల్లూరు జిల్లాకే రూ.718 కోట్ల ప్రాజెక్టులు ఆమోదమై టెండర్లు కూడా పిలిచారని, అమలు విషయంలో మాత్రం లోపాలు కనబడుతున్నాయన్నారు. త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త స్తంభాలు, 55 ఎంఎం మందంతో ఐదు లైన్ల వైర్లు ఏర్పాటు చేయాల్సిన చోట, ఒకే గ్రామంలో కొన్ని బజార్లకు మాత్రమే కొత్త లైన్లు వేసి, మిగతా వీధుల్లో పాత స్తంభాలు, పాత వైర్లు అలాగే వదిలేశారన్నారు. ఫలితంగా ఒక గ్రామంలో కొందరికి త్రీ ఫేజ్, మరికొందరికి సింగిల్ ఫేజ్ కరెంట్ అందుతుందన్నారు. అందువలన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని సమానంగా పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో కేంద్రం మంజూరు చేసిన వేల కోట్ల రూపాయలు వృథా అవుతాయన్నారు. ప్రజలకు సమానంగా నాణ్యమైన కరెంట్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని, అయితే కాంట్రాక్టర్లు, అధికారులు చేసిన నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో విభజన భావం రావడం మంచిది కాదన్నారు. ఈ సమస్యను తక్షణమే సరిచేయడం ప్రభుత్వ ధర్మమని, విద్యుత్ శాఖ అధికారులు ఒక సమగ్ర సమీక్ష జరిపి, ప్రతి గ్రామాన్ని ఒకే యూనిట్‌గా తీసుకొని పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ లో కోరారు..

# నిండా ముంచిన గోదావరి





గత మూడు నెలలుగా దోబూతులాడుతున్న గోదావరి తమకు తీరని నష్టాన్ని మిగిల్చిందని విలీన మండలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుల ప్రభావంతో ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభం నుండి గోదావరి వరద ఐదు సార్లు మొదటి ప్రమాద హెచ్చరికకు చేరుకుంది. కాగా పెరిగిన వరద ఉధృతి కారణంగా విలీన మండలాల్లోని పత్తి వరి మిర్చి సాగు చేస్తున్న రైతులు పంట నష్టపోయి పెట్టుబడి కోల్పోయామని ఆవేదన చెందుతున్నారు. పంట నష్టపోయి నా పర్లేదని మరో పంటను సాగు చేసుకుందామంటే ఎప్పుడు మరల గోదావరి ఉధృతం అవుతుందన్న భయం విలీన రైతులను వెంటాడుతుంది పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావంతో వరద ఉధృతి పంటచేయలను ముంచేత్తుతుందని గతంలో మొదటి ప్రమాద హెచ్చరిక అంటే గోదావరి కనీసం ఒడ్డును కూడా తాకేది కాదని అలాంటిది ఇప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక అనగానే గ్రామాల శివారులోని పంటచేలను ముంచెత్తుతుందని వాపోతున్నారు పోనీ ఏమీ చేయకుండా అలా వదిలేద్దామా అంటే కూర్చొని తింటే గుట్టలైన కరిగిపోతాయి కదా అని రైతులు అంటున్నారు. ప్రభుత్వం 2017 లో భూ పరిహారం ఇచ్చిందని ఇటీవల కేవలం 41.15 కాంటూర్ పరిధిలోని గ్రామాలకు మాత్రమే ఆర్ అండ్ ఆర్ పరిహారం జమ చేసిందని 45 కాంటూరు కి ఎప్పుడు ఇస్తారు అనేది ఇంతవరకు స్పష్టం చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పరిహారం వచ్చేవరకైనా భూములు సాగు చేసుకుంటే ఆర్థికంగా ఇబ్బంది ఉండదు అన్న ఆశతో సాగు కొనసాగిస్తున్నామని రైతులు పేర్కొన్నారు నిర్వాసితుల పాలిట ప్రభుత్వం మానవయ్య కోణంలో ఆలోచించి పంట నష్టపోయిన రైతులకు ముంపు పరిహారంతో సంబంధం లేకుండా నష్టపరిహారాన్ని అందించాలని మరలా విత్తనాలను ఉచితంగా అందజేయాలని రైతులు కోరారు

# ప్రకృతి సిద్ధ ఆహారం ఆరోగ్యానికి మూలాధారం

- బీజేపీ నేత చంద్రప్ప

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**

శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి గ్రామంలో తేజోరస సంస్థ ఆధ్వర్యంలో ఆహారోగ్యం పేరుతో గ్రామ ప్రజలకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన సహజ ఆహారాల అవసరం నేటి సమాజానికి ఎంతైనా ఉందని మాట్లాడారు. ఈ సదస్సులో ప్రకృతి సిద్ధమైన ఆహారంతో ఆరోగ్యం, రుచి ఎలా వస్తాయి అనే అంశంపై నిపుణులు విశ్లేషణాత్మకంగా వివరించారు. మన సమాజం సాంకేతికంగా ఎదుగుతున్నప్పటికీ, ఆరోగ్య పరంగా మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్‌లో లభిస్తున్న ప్రాసెస్డ్ ఫుడ్స్ వల్ల అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సహజమైన, సాంప్రదాయ ఆహారపు అలవాట్లను మళ్లీ ఆచరించడం తప్పనిసరి అని అన్నారు. తన చిన్న వయసులోనే ఆహారోగ్యం ఉత్పత్తులను ప్రారంభించి, ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న కీర్తిను ఆయన అభినందించారు. ఇలాంటి యువత సమాజానికి మార్గదర్శకులు కావాలి అని అన్నారు. సదస్సులో పాల్గొన్న ఔత్సాహికులు, వినియోగదారులు అడిగిన సందేహాలకు కీర్తితో పాటు



ఇతర డైటీషియన్లు సమగ్రమైన సమాధానాలు ఇచ్చారు. సహజ ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం ఎలా సాధించవచ్చో వివరణాత్మకంగా వివరించారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ జగదీశ్వరరెడ్డి, తేజోరస ఫౌండర్ సంగటి విష్ణు, కీర్తీ, ఆహారోగ్యం క్లినికల్ డైటీషియన్ లు డా. పూజిత, భాగ్యరేఖ, గోవర్ధన్, అనూష, ఆశ్రీత లు డా. చంద్రప్పని మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాపుగున్నేరి గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, యువత విస్తృతంగా పాల్గొన్నారు.

# న్యాయవిద్య, పరిశోధన కోసం అంతర్జాతీయ న్యాయ వర్సిటీ ఏర్పాటు బిల్లు-2025 ను మండలి ఆమోదించింది.





ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ)ˇట్టం-2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం 2006 బిల్లు ఆమోదం.

ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025 ఆమోదం.

టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను (సవరణ) బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది.

# దప్పు కళాకారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: ( రిపోర్టర్: రంజిత్ చిత్తూర్)**

ఈ నెల 29వ తేదీన శ్రీకాళహస్తిలోని మహేష్ కళ్యాణ సదన్ వేదికగా జరిగే డప్పు కళాకారుల సంఘం తిరుపతి జిల్లా ప్రప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం డప్పు కళాకారుల సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరుకానున్న ఈ సమావేశాల్లో డప్పు కళాకారుల సమస్యల పరిష్కారంపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు పెంచలయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, సంక్రాంతి వెంకటయ్య, గెడి వేణు, గంధం మణి, రాపూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



శ్రీకాళహస్తి పట్టణంలో దేవీ నవరాత్రుల శుభ సందర్భంగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ సీతాలాంబ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి మరియు దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీ సీతాలాంబ తల్లి దేవస్థానం చైర్మన్ పాలమంగళం రవి, వారి కుటుంబ సభ్యులు బియ్యపు శ్రీవాణి రెడ్డికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ పూజారులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి సమక్షంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందర్ రాజు, బాలిశెట్టి శేఖర్, పుట్టా లీలావతి, ఆరిఫ్, కోళ్లూరు హరినాయుడు, మున్నా రాయల్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, వల్లం గోపి, మోహన్ గౌడ్, పఠాన్ ఫరీద్, పీఎం చంద్ర, ఆర్మార్డ్ శంకర్, కుమార్, నారాయణ, అస్లాం, జీవీకే రెడ్డి, సూర్య, సతీష్, యాకూబ్, సురేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఎంజీఎం లో '3కె రన్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**




ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు 'రన్ శ్రీకాళహస్తి రన్' (3కె రన్) నిర్వహించనున్నట్లు ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గూడ్లూరు మయూర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 3కె రన్ ఎంజీఎం హాస్పిటల్స్ ప్రాంగణం నుండి ప్రారంభమై 2 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, శ్రీకాళహస్తి ప్రజలు అందరూ పాల్గొని భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 'రన్ శ్రీకాళహస్తి రన్' (3కె రన్)లో పాల్గొనదలచిన వారు 7288877300, 7288877308 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# సుజనా చౌదరికి ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్

**తిరుపతి,గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



ప్రముఖ కవి, జాతీయవేత్త గుర్రం జాషువా గారి 130వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి తిరుపతికి విచ్చేసిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ కేంద్ర మంత్రి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) గారికి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నాయకులు కలిసి ఆయనను కలంకారి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సీనియర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన 4వ వార్డు ఇంచార్జ్ ఉలస రామ్మూర్తి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)**



శ్రీకాళహస్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు పరిసరాలు శుభ్రంగా లేవని స్థానిక ప్రజలు వార్డు ఇంచార్జ్ ఉలస రామ్మూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రామ్మూర్తి వార్డులో పరిశీలన జరిపి, ప్రజల విన్నపం మేరకు పరిసర ప్రాంతాలను జెసిబి సాయంతో శుభ్రం చేయించారు.

**ఈరోజు జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రంలో ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ యాదవ్ అన్నతో కలిసి రైతులతో కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు... మరియు కూటమి నేతలు.**

## పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

రాష్ట్ర అసెంబ్లీ సమావేశం ముగిసిన అనంతరం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు గారు పోలవరం నియోజకవర్గంలో విద్యా రంగం అభివృద్ధి గురించి మంత్రి గారితో చర్చించారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, పాఠశాల భవనాల మరమ్మత్తులు, హాస్టల్‌లలో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యా శాతం పెంచేందుకు, డిజిటల్ ఎడ్యుకేషన్, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, ఉన్నత విద్యకు ప్రోత్సాహకాలు అందించేలా ప్రత్యేక పథకాలు అమలు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మంత్రి నారా లోకేష్ గారు ఎమ్మెల్యే అభ్యర్థనలను శ్రద్ధగా విని, విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పోలవరం నియోజకవర్గానికి కూడా తగిన నిధులు, సౌకర్యాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు మంత్రి స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ ఉన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయంలో చెప్పుల కోసం భక్తుల శోధన యాత్ర


**- హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్ బాబు**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారుల నాలుగు గోపురాల వద్ద చెప్పుల స్టాండ్లను ఏర్పాటు చేసినా, అవి ఖాళీగానే కనిపిస్తున్నాయి. భక్తులు తెలియక గోపురాల వద్దే చెప్పులు వదిలిపెట్టి దర్శనానికి వెళ్తున్నారు. తిరిగి వచ్చేసరికి తమ చెప్పులు కనిపించక, అవి నాలుగో గేట్ వద్ద గుట్టలుగా పడిపోవడంతో ప్రతి రోజు భక్తులు వాటిని వెతుక్కుంటూ ఇబ్బందులు పడుతున్నారు. చెప్పులు ఎక్కడ వదలాలో సూచించే సిబ్బందిని అక్కడ నియమిస్తే భక్తులు నేరుగా చెప్పుల స్టాండ్‌లో వదిలి వెళ్తారని హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్ బాబు సూచించారు. ఈ సమస్యకు సంబంధిత అధికారులు వెంటనే పరిష్కారం చూపించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని కోరారు.

## ఇటీవల విడుదల చేసిన GO MS no 5 dated 14-08-2025



వివాదాలకు , మనస్పర్ధలకు దారి తీసే అవకాశం ఉందని, ప్రభుత్వం ముందుగా సరిచేసుకుంటే అనవసర సమస్యలు రాకుండా ఉంటాయని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ నేడు శాసన మండలిలో చెప్పారు. దొమ్మరి కులం వారు తమ కుల పేరు ప్రస్తావన సమాజం లో గౌరవ ప్రదంగా లేదని , దొమ్మోరోడా, దొమ్మరి నాకొడక, దొమ్మోరోడివిలా ఉన్నావు అని సమాజంలో, చిత్ర పరిశ్రమలో అనడం మూలంగా వారి మనసులు నొచ్చుకుంటున్నాయని, అందుకోసం " దొమ్మర " కులం పేరును దొమ్మర ( గిరి బలిజ) గా పేరు మారుస్తూ జి ఓ చేయడం బలిజ కుల ప్రజలు తీవ్ర అభ్యతరం చెపుతున్నారు . పేరు మార్చాలంటే ఏదైనా కొత్త పేరు పెట్టాలికానీ,
దొమ్మరి అనే పేరు తీయకుండా బ్రాకెట్ లో గిరి బలిజ అని పేరు జత చేయడం, దొమ్మరి వారు కూడా సంతోషంగా లేరు. ఒక ప్రత్యేక చారిత్రిక నేపథ్యం ఉన్న బలిజ పేరును వెరే కులానికి అంటగట్టడం ఎంతమాత్రం సరికాదు. గిరి దొర, గిరి నాయక అని పేరు పెట్టి వారిని గౌరవించాలి కానీ సంప్రదాయాలకు సంబంధంలేని కులాన్ని కి ,కాపు,బలిజ కులం పేరుతో పిలవడం సరికాదు. ప్రభుత్వం వెంటనే ను సరిచేసి ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి అని కౌన్సిల్ లో ప్రస్తావించగా వెల్ఫేర్ మంత్రి ఎస్ సవిత ను పునః పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ెలిపారు. వంక రవీంద్ర నాథ్
బలహీనపడుతున్న వాయుగుండం

## చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు

కర్నాటక నుంచి తెలంగాణ వరకు విస్తరించిన ద్రోణి
ఏపీలో విస్తారంగా వర్షాలు పడే అవకాశం
అల్లూరి, ఏలూరు, నంద్యాల, అనంతపురంలో భారీ వర్షాలు
తీరం వెంబడి గంటకు 40-50కి.మీ. వేగంతో గాలులు
మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక
ఈనెల 30నాటికి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం
అక్టోబర్ 1 నాటికి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

# అనంతా కాలేజ్ ఆఫ్ లా, తిరుపతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుక



తిరుపతి,గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

అనంతా కాలేజ్ ఆఫ్ లా, తిరుపతి గ్రాడ్యుయేషన్ డే వేడుకను హెూటల్ రెగాలియా, తిరుపతిలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ రవి అనంత, అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మరియు అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో చైర్మన్ రవి అనంత అనంత రాజమ్మ మెమోరియల్ గోల్డ్ అండ్ సిల్వర్ మెడల్స్ ను మెరిట్ విద్యార్థులకు అందజేశారు. చైర్మన్ మరియు న్యాయమూర్తులు విద్యార్థులకు న్యాయ వృత్తి ప్రాముఖ్యతపై కీలక సందేశాలు అందించారు. వారు, విజయం అనేది మార్కులు లేదా పతకాలతో కొలవబడదు. వివిధ పరిస్థితుల్లో నిలబడగలగడం, న్యాయ రంగంలో బాధ్యతాయుత పాత్రను పోషించడం, సమాజానికి సేవ చేయడం, ఇవే నిజమైన విజయం. జ్యుడిషియల్ ఆఫీసర్‌గా, లా ఆఫీసులో లేదా న్యాయ వ్యవస్థలో ఏ పదవిలో అయినా సేవ చేయగలగడం నిజమైన విజయానికి ప్రమాణం అని తెలిపారు. అంతేకాక, ప్రిన్సిపల్‌కు అకాడెమిక్ డైరెక్టర్‌గా ప్రమోషన్, డాక్టర్ సిరి కుమార్, ను ప్రిన్సిపల్‌గా మరియు డాక్టర్ శారద కి వైస్ ప్రిన్సిపల్‌గా నియామకాలను అధికారికంగా ప్రకటించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతా కాలేజ్ ఆఫ్ లా తరపున నిర్వాహకులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కార్యక్రమానికి సహకరించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి మరియు స్టాఫ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

# అడవి బిడ్డలకి అన్నీ కష్టాలే...

**- కలెక్టర్ గారు జర ఇటు చూడండి సారూ.....!**
**- దశాబ్ద కాలంగా చీకట్లో మగ్గుతున్న వలస గిరిజన బిడ్డలు**
**- మా బ్రతుకుల్లో వెలుగులు నింపరా సారూ...!**
**- ఈ చీకటి బతుకులు ఇంకెన్నాళ్లు....**
**- పట్టించుకోని అధికారా యంత్రాగమా.....!**
**- మా బ్రతుకులు మార్చండి....**





అడవిబిడ్డలను అన్నీ విధాలా ఆదుకుంటామని ,అభివృద్ధి పథంలోకి తీసుకువొస్తామని ప్రజాప్రతినిధులు ఓట్ల సమయంలో ప్రతీసారి చెప్పే ఊతపదాల మాటలు నీటమూటలయ్యాయని, అనాదిగా ఆడవినే నమ్ముకొని జీవిస్తున్న అడవి బిడ్డలకు అడుగడుగునా కష్టాలే ఎదురువతున్నాయని వారి మాటల్లోనే తెలుస్తుంది.

కుక్కునూరు మండలంలోని పెదరావిగూడెం పంచాయతీలో నివసిస్తున్న అడవిబిడ్డల బండారిగూడెం, చీపురుగూడెం, గిరిజన గ్రామాల్లో సమస్యలవెల్లువ...
గిరిజనులలను అన్ని విధాలా ఆదుకునేందుకు ఐటీడీఏ ను ఏర్పాటు చేసినా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమో పాలకుల అలసత్వమో కానీ వారి బ్రతుకులు మాత్రం బాగుపడడంలేదని బాధను వ్యక్తం చేస్తున్నారు. పేరుకే అడవి బిడ్డలు ఏ విధమైన అభివృద్ధికి తోడ్పాటు లేని అధికార యంత్రాంగం. దశాబ్ద కాలంగా విద్యుత్ లేక చీకట్లోనే బ్రతుకు బండి లాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటిపడితే పాములకు అడవి, విష జీవులతో జీవిత చెలగాటం తప్పడంలేదు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అపుడపుడు కొన్ని సేవా సంస్థలు ,ప్రభుత్వ సంస్థలు కూడా అడవి బిడ్డల జీవితాలు చూసి చలించి ఎంతో కొంత తోడ్పాటు ధైర్యాన్ని ఇచ్చేవారని వాపోయారు. నడవడానికి రోడ్డు లేని జీవితాలు చినుకు పడితే కాళ్లు కదలని ఈ దారిలో జీవితం దుర్భరం. అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే ఇప్పటికి "డోలి" పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఆరోగ్య పరిస్థితిని కూడా పట్టించుకునే అధికార యంత్రాంగం ఈ గ్రామాలకు ఆమడ దూరంలో ఉన్నాయని అనడంలో సందేహంలేదు...ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని గిరిజన బిడ్డల ఆవేదన.

# శ్రీకాళహస్తి కూరపాటి రాజేంద్రప్రసాద్‌కి "సంగీత కళ నందీశ్వర పుష్కారం

విజయవాడ, గాయత్రి వార్తలు,:
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)



శ్రీకాళహస్తి తాలూకా కి చెందిన డోలు విద్వాంసులు కూరపాటి రాజేంద్రప్రసాద్ కి జాతీయ స్థాయిలో సంగీత కళలలో చేసిన విప్లవాత్మక కృషికి గుర్తుగా "సంగీత కళ నందీశ్వర పుష్కారం" అందుకున్నారు. ఈ అవార్డు కార్యక్రమం విజయవాడలోని లబ్బీపేట వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీ వాగ్దేవి వాయిద్య సంగీత కళ నృత్య సంస్కృత సంస్థ నిర్వహించిన ప్రోగ్రామ్‌లో 5,000 మంది కళాకారుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రసిద్ధ శని కళాకారుడు శుభలేఖ సుధాకర్ చేతుల మీదుగా కూరపాటి రాజేంద్రప్రసాద్ కు సంగీత కళ నందీశ్వర అవార్డు ప్రధానమైంది. పుష్కార గ్రహీత కూరపాటి రాజేంద్రప్రసాద్ ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఎన్నో ఆస్థాన మండపాల్లో సంగీత కచేరీలు నిర్వహించగా, అందుకుగాను ఈ గుర్తింపును అందుకున్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నాయి బ్రాహ్మణ కళాకారుల సేవా సంఘం యాకసిరి శ్రీహరి, యాకసిరి కృష్ణమూర్తి, నాయి బ్రాహ్మణ కళాకారుల సేవ అధ్యక్షులు కొత్తపట్నం మహేంద్ర చల్లగుండ్ల వెంకటముని, నాయి బ్రాహ్మణ కళాకారులు చల్లగుండ్ల మునిమల్లికార్జున, అవ్వులపాటి నారాయణ, మొగులూరు అంజయ్య, జన్నేరి బాలు, జన్నేరి ఉదయ్ కుమార్ మరియు ముచ్చివోలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల సత్వర సెటిల్మెంట్

- బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ



మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది.- చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్కు చెల్లించాలి.- ఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలి.- సహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరి మితిగా పెట్టుకోవాలి.-బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు.-అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ద వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి.-చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్మెంట్ పూర్తి చేయాలి.-15 రోజుల్లోగా క్లెయిమ్ సెటిల్ చేయలేకపోతే అందుకు కారణాలు ఏమిటో నామినీ, చట్ట బద్ద వారసులకు తెలియజేయాలి.-హేతుక కారణం లేకుండా ఆలస్యం చేస్తే, ఖాతాలోని మిగులుపై బ్యాంక్ అమలు చేస్తున్న వడ్డీకి తోడు 4% వార్షిక వడ్డీ చెల్లించాలి.??లాకర్లోని వస్తువుల అప్పగింతలో ఆలస్యమైతే రోజుకు రూ.500 చొప్పున జరిమానా చెల్లించాలి.
-